



ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం ఫిబ్రవరి 10 , 2024 8 పేజీలు


## గ్రంథాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**తలమడుగు,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్**

గ్రంథాలయం ఏర్పాటు చేయడం అంటే గ్రామాన్ని మండలాన్ని జిల్లాని అభివృద్ధి చేసినట్టే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో శుక్రవారం దాతల సహకారంతో స్వామి వివేకానంద గ్రంథాలయంను ప్రారంభించిన అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ గ్రంథాలయ ఏర్పాటుకు యువకులు అడిగిన వెంటనే స్పందించి నేనున్నానని అండగా నిలుస్తూ



రూ.40,000 రూపాయల విలువల గల స్టడీ మెటీరియల్స్ ను తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి కొనివ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపి ఆయనతో పాటు గ్రంథాలయ ఏర్పాటుకు కుర్చీలు, ర్యకులు కొనిచ్చిన దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ మా సొంత గ్రామం అభివృద్ధిలో ఎప్పుడూ ముందుంటాం యువకులు చదువులు రాణించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నావు వాళ్లే ముందుకొచ్చి గ్రంథాలయం ఏర్పాటు చేద్దామన్న మరుక్షణమే నేను ఓకే అని నా వంతుగా సహాయం చేశానని నేనెప్పుడూ యువకులకు అండగాని నిలుస్తానని అన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఓ గ్రామంలో గ్రంథాలమీద పాటు చేయడం అభినందనీయమని ప్రతి గ్రామంలో కూడా బడితో పాటు గ్రంథాలు మీరు పాటు చేసుకోవాలని సూచించారు. మన దగ్గర సౌకర్యాలు కోల్పోతామేమో గాని మన లోపల ఉన్న ఈ చదువును మాత్రం ఎప్పటికీ కోల్పోమని ప్రతి ఒక్కరు చదువుకోవాలని గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలను పై గ్రామస్తుల వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు.గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్లు నూతిలను నర్సరీ పాఠశాలను సందర్శించారు. ఆ గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు గత ఐదు రోజుల నుంచి గ్రామానికి నీళ్లు రావడంలేదని కలెక్టర్ ఫిర్యాదు చేశారు. వెంటనే తాసిల్దార్ ఈ సమస్యపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఈఈ పిఆర్ మహావీర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణు, తహసీల్దార్ రాజ్ మోహన్, ఏంపిడిఓ రమాకాంత్, పంచాయతీ సెక్రటరీ అభయ్ కుమార్, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జడ్పిటిసి బాబాన్న, ప్రకాష్ రావు,రమేష్ రెడ్డి, వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ పోత రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, గ్రంథాలయం ఇన్చార్జి బొజ్జ మహేందర్, ఎస్పీ సెల్ అధ్యక్షులు అశోక్,గంగాధర్, దివాకర్, వెంకటేష్, సాంబశివ్,రాకేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్ దరఖాస్తులపై సమగ్ర విచారణ నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,09,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన వారికి 500 రూపాయలకు అందించే గ్యాస్ కనెక్షన్ కొరకు ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని సబ్బెపల్లి, పడ్తనపల్లి గ్రామాలలో తహశిల్దార్ సతీష్కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ హై, ప్రత్యేక అధికారులు, పంచాయతీ





కార్యదర్శులతో కలిసి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి తిరుగుతూ మహాలక్ష్మి గ్యాస్ కనెక్షన్ సంబంధిత వివరాలను పరిశీలించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్యాప్ నందు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా అర్హులకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రజలను దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హత గల వారికి 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందనితెలిపారు. ఈ క్రమంలో ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తుల సంబంధిత కుటుంబాలను సమగ్ర విచారణ జరిపి పూర్తివివరాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నియమించిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన కొనసాగుతుందని, ఈ మేరకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిది,ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి మాస్టర్ ట్రైనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే సెక్టోరల్ అధికారులు, ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నియమావళి, విధుల నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో జిల్లాలో పోలింగ్ కేంద్రాలు పెరిగాయని, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందరికీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై అవగాహన కల్పించడం శిక్షకుల బాధ్యత అని అన్నారు. మొదటగా సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అనంతరం ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వవలసి ఉన్నందున మాస్టర్ ట్రైనర్లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో సమస్య తలెత్తినట్లయితే పోలింగ్ ప్రక్రియలో అంతరాయం లేకుండా



వెంటనే పనిచేసే/ మార్చే విధంగా సెక్టోరల్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించాలని, ప్రిసైడింగ్ డైరీలో ప్రతి సమాచారాన్ని నమోదు చేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ధాన్యం తరుగు డబ్బులు ఎవరి జేబులోకి వెళ్లాయి

## -ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆరెస్ పార్టీ కనుమరుగు కావడం తథ్యమని, బీఆరెస్ కు ప్రజల్లో ఆదరణ తగ్గడంతో ఆపార్టీ నేతలు సందిగ్ధంలో పడ్డారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడిని బీఆరెస్ నేతలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతుల నుంచి ధాన్యం తరుగు పేరుతో రైతుల నుంచి దోచుకున్న సొమ్ము ఎవరి ఖాతాలో పడిందో బీఆరెస్ నేతలు జావాబు ఇవ్వాలని నిలతీశారు.డీసీఎంఎస్ లో జరిగిన అక్రమాల పుట్టను తవ్వితీస్తానని ఇప్పటికే డీలర్ షిప్ తీసుకున్న వారు డబ్బులు వాపస్ తీసుకోవాలని సూచించారు.లక్షెట్టి పేటలో గుట్టను తవ్విన ఘనాపాటి ఏ పార్టీ వాడని ప్రశ్నించారు. సింగరేణి ఉద్యోగి చనిపోయాడని దొంగ డెత్ సర్టిఫికెట్ పొంది ఉద్యోగం పొందిన యువతి పై విచారణ జరుగుతుందని ఆమెకు సహకరించిన వారి గుట్టు బయటపడుతుందని తెలిపారు.ఉత్తర తెలంగాణలో ఎక్కడా లేని విధంగా మంచిర్యాల పురపాలక సంఘం భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. రెండు,మూడు రోజుల్లో ఐబీ స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తానని వెల్లడించారు. రాళ్ళవాగు ఇరువైపులా కరకట్ట నిర్మాణంకు అనుమతి రాగా నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు.గ్రామాలకు కూడా గోదావరి నీరు సరఫరాకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచిర్యాల పురపాలక సంఘంను కార్పొరేషన్ చేసి రాష్ట్రంలో నే నంబర్ వన్ మున్సిపాలిటీగా గుర్తింపు తెస్తానని తెలిపారు. మంచిర్యాలలో అదనంగా రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆసుపత్రిలో వైద్యం కోసం ప్రభుత్వం ఇచ్చే నిధులు పార్టీలకు అతీతంగా ప్రజలకు ఇస్తున్నానని ఇటీవల బీజేపీకి చెందిన ఓ వ్యక్తికి సహాయం చేశానని తెలిపారు.ప్రజల సంతోషమే నా ధ్యేయమని విశ్రాంతి లేకుండా శ్రమిస్తానని అన్నారు.సింగరేణి ఉద్యోగాల కోసం ఆశావహుల వయోపరిమితి రెండేళ్లు పెంచాలని కోరగానే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రేమ్ సాగర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కంటి ఆపరేషన్లకై లయన్స్ ఆసుపత్రికి రోగుల తరలింపు

**ఖానాపూర్,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని శ్రీ మాధవి కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ నేతృత్వంలో ఉచిత కంటి ఆపరేషన్ల కోసం శుక్రవారం 10 మంది రోగులను ఆర్మూర్ లోని లయన్స్ కంటి ఆసుపత్రికి రోగులను తరలించారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ తూము నిఖిత చరణ్ ఆద్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తమై ప్రత్యేక వాహనంలో ఆర్మూర్ కి తరలించారు.రోగులకు ఉచిత ఆపరేషన్లతో పాటు సహాయకులకు సహితం భోజన వసతి,ఉచిత రవాణ సౌకర్యం




కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత అధ్యక్షుడు సాదుల వెంకట స్వామి, జిల్లా అదనపు క్యాబినెట్ కోశాధికారి పాలెపు సుదర్శన్,జిల్లా చేర్మెన్ కారింగుల వెంకటేశ్వర్లు,డైరెక్టర్ తూము చరణ్,డాక్టర్ నిఖిత, శ్రీ మాధవి కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఆర్పీల సమస్యలకై ప్రజా దర్బార్‌లో వినతి పత్రం

**ఖానాపూర్,ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్:**
ఆర్పీల వేతన సమస్యల కొరకై ఆర్పిలు అందరూ శుక్రవారం రోజున ప్రజదర్బార్ కి వెళ్లి వారి వారి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్పిలకు రావలసిన ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాలని అని అన్నారు. ఆర్పీలు చాలీచాలనీ 4000 రూపాయల జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ, వారికి తగిన వేతనం లభించడం లేదు అని అన్నారు.ఈ గౌరవవేతనం 4000 కూడా గత ఎనిమిది నెలలుగా అందక,ఆర్థికంగ చాలా ఇబ్బందులతో సతమవుతమవుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనైనా తమకు 18 వేల వేతనము వరకి పెంచి , వేతనాలను నెలనెలా ఆర్పిల వ్యక్తిగత ఖాతాలలో వేయాలని విన్నవించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాజు రాజేందర్,లావణ్య,రామలక్ష్మి నారాయణ,రమేష్,సులోచన రాజలింగం ఎ.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నోటు బుక్కులు పెన్నులు అందజేత



**ఖానాపూర్,ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్:**
పిఆర్టియు పాధ్యాయ సంఘం వ్యవస్థాపకులు కీ.శే.సామల యాదగిరి జయంతి మరియు పిఆర్టియు రాష్ట్ర సంఘం ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం పిఆర్టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వాల్గొటి కిషన్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల పాత ఎల్లాపూర్ లకు చెందిన 150 మంది విద్యార్థులు కు లాంగ్ నోటుబుక్స్ మరియు పెన్నులు ఉచితంగా అందజేశారు. పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ & పిజి హెచ్ఎం ఆసురి రమాదేవి విద్యార్థులుకు అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారుతీ స్వామి, ఉపాధ్యాయులు మల్లయ్య, విజయ్, తిరుమల, శ్రీనివాస్, సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**



ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని కోసర గ్రామపంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ



సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విశేష కృషి చేస్తుందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని అన్నారు. తరగతిలో బోధన ఉపకరణాలపై 1, 3 విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని తరగతి గదిలోని జ్యూట్‌లో విద్యార్థుల స్థాయిని బట్టి పుస్తకాల అమరిక విధానాన్ని వివరించారు.ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్ షెడ్ పథకం,పి.ఎం కె. ఎస్. వై.2-0 క్రింద చేపట్టే ఊట కుంట పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ పథకం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు.ఈ.పి.ఏ. కింద చేపట్టిన కమ్యూనిటీ షెడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణం కనిపించడం లేదని కలెక్టర్‌కి రుయ్యాడి యువకుల వినతి

**- మా గ్రామంలో ఎక్కడైనా మాకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయండి సారు**

**- ఇప్పుడున్న క్రీడా ప్రాంగణం పనికిరాకుండా అయిపోయింది అందులో సమస్యలతో ఉపయోగపడకుండా మారింది**

**- రెండు రోజుల్లో మండల తాసిల్దారును పంపించి సమస్యను పరిష్కరిస్తా కలెక్టర్ భరోసా**



**తలమడుగు,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో గల గ్రంథాలయాన్ని ప్రారంభించడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అందులో భాగంగా పలు సమస్యలపై వినతి పత్రాలు గ్రామస్తులు అందజేయగా ముఖ్యంగా యువకులు అందించిన క్రీడా ప్రాంగణ సమస్య వినతి పత్రం హాట్ టాపిక్ గా నిలిచింది యువకులు క్రీడా ప్రాంగణం లేనట్టుగా, ఉన్న పనికిరాకుండా, పేరుకే క్రీడా ప్రాంగణం అది ఎక్కడ కనిపించదు ఆటలాడుకోవడానికి స్థలం అంటూ మాకు గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది ఇప్పటివరకు తెలిదు ఓ స్థలం ఉన్న అందులో ఆ స్థలం లో సమస్యలు ఉన్నాయని స్థానిక మాజీ సర్పంచ్ వివరణ ఇచ్చారు. సమస్యలు ఉన్నా లేకున్నా మాకు గతంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినదాన్నైనా లేదా కొత్త క్రీడా ప్రాంగణమైన మా కోసం వెంటనే స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ను కోరినా యువకులు దీనికి కలెక్టర్ రాహుల్ రాజ్ స్పందిస్తూ రెండు రోజుల్లో స్థానిక తహసీల్దారును ప్రస్తుతం ఉన్న క్రీడా ప్రాంగణంలో ఉన్న సమస్యలపై ఆరా తీయాలని కోరారు. మరి యువకుల సమస్య తీరేనా, అలానే ఉండిపోయేన చూడాలిగా. ఈ సమస్య గురుంచి తెలియలన్న ఈ రెండు రోజుల్లో మండల తహశీల్దార్ ఇక్కడికి వచ్చి తెలుసుకుంటేనే పూర్తవుతుంది కావచ్చు అంటున్న గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, తహశీల్దార్ రాజ్ మోహన్,ఎంపిడిఓ రమాకాంత్ యువకులు ప్రవీణ్ కుమార్,రమాకాంత్,ప్రమోద్,సురేష్,లస్మన్న,రము తదితరులు ఉన్నారు.

# విశ్వహిందూ నూతన కమిటీ ఎన్నిక



**తలమడుగు,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్**

హిందువులంతా ఏకమవ్వాలని భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలు ప్రతి ఒక్కరు పాటించాలని విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షులు బోండ్ల నారాయణ అన్నారు. తలమడుగు మండలంలోని ఆర్లి (కె) గ్రామంలో విశ్వహిందూపరిషత్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ కమిటీ అధ్యక్షులుగా మైస సురేష్,ఉపాధ్యాక్షులుగా ఎనుగంటి శ్రీనివాస్ ,పోతుగంటి ఊశన్న, కార్యదర్శిగా కోరండ్ల పురుషోత్తం, సహ కార్యదర్శిగా నిమ్మల ఉదయ్,ఎల్గి ప్రశాంత్ రెడ్డి, బజరంగ్ దళ్ ప్రముఖ్ నారు వంశీ ,సహ బజరంగ్ దళ్ ప్రముఖ్ గా వేల్మ దత్తాత్రి గోరక్ష ప్రముఖ్ ఎనుగంటి శ్రీకాంత్, సహ ప్రముఖ్‌గా వేముల పునీత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షులు బోండ్ల నారాయణ మరియు తలమడుగు ప్రఖండ కార్యదర్శి దాతజి కిరణ్ పాల్గొన్నారు.

# అడవుల,వన్యప్రాణుల సంరక్షణ చర్యలను పరిశీలించిన అటవీ అధికారులు




**కడెం,ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ అటవీ రేంజి పరిధిలోని గండి గోపాల్ పూర్ బేస్ క్యాంపును,ఉడుంపూర్ కల్పకుంట గ్రాస్ ప్లాంటును అటవీ అధికారులు పరిశీలించారు. ఎన్టీసిఏ సెక్యూరిటీ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు, ఐఎఫ్ఎస్ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆలోక్ కుమార్ మధ్యప్రదేశ్ మరియు యోగేష్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ అరుణాచల్ ప్రదేశ్, నిర్మల్ డీఎఫ్ఓ రామ్ కిషన్,ఎఫ్ డిఓ భవాని శంకర్ శుక్రవారం రోజున సందర్శించి ,పరిశీలించరు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో వన్యప్రాణుల సంరక్షణ కొరకు చేపట్టిన గ్రాస్ ప్లాంట్లు తదితర చర్యలు,అడవుల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన నిఘా విభాగలను పరిశీలించారు. అనంతరం ఐ లవ్ కవ్వాల్ లోగో వద్ద పర్యటించారు. సంబంధిత పూర్తి నివేదికలను ఎన్టీసిఏ మరియు అటవీశాఖ ఉన్నతాధికారులకు అందియనున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్ ,డిఆర్ఓ ప్రకాష్ ,అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మంచిర్యాల మున్సిపాలిటీకి నూతన చైర్మన్, వైస్ చైర్మన్

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి09, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం మంచిర్యాల మున్సిపాలిటీకి నూతన చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం ఏకగ్రీవంగా జరిగింది. 15 రోజుల క్రితం కాంగ్రెస్ కౌన్సిలర్లు అప్పటి బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల నుండి తప్పుకున్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మంచిర్యాల మున్సిపాలిటీకి నూతన చైర్మన్ గా 30వ వార్డుకు చెందిన రావుల ఉప్పలయ్యను,2వార్డుకు చెందిన సల్ల మహేష్ ను వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మంచిర్యాల ఆర్డీవో వాడాల రాములు ప్రకటించారు.




# బిజెపి చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జిగా క్యాతం వెంకటరమణ

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జిగా గోదావరిఖనికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణను భాజపా రాష్ట్ర నాయకత్వం నియమించింది. చెన్నూరు నియోజకవర్గంలోని వేలాల చెన్నూరులతో పాటు మంచిర్యాల, ముల్కల్ల లక్షెట్ పేట్ లలో నిర్వహించిన గోదావరి హారతి, హిందు డిజిటల్ లాంటి కార్యక్రమాల ద్వారా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లేందుకు అనుగుణంగా పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా మెండుగా అవకాశాలు ఉన్న నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి గా క్యాతం వెంకటరమణను శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా తనను నియమించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమానికి విచ్చేసిన వెంకటరమణను మందమర్రి భాజపా పార్టీ నాయకులు షాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, ప్రోగ్రాం కో కన్వీనర్ మల్లోజుల అభిలాష్, భూత్ కోఆర్డినేటర్ రమేష్, కోఆర్డినేటర్ రామ్ కిష్టయ్య, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రామటెంకి దుర్గరాజ్, పోతునూరు రాజేందర్,ఏర్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





సూర్య



# వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్ :**



రాబోయే లోక్సభ ఎన్నికలు-2024 లో విధులు కేటాయించబడిన వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు పారదర్శకంగా,నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు విధుల పట్ల జవాబుదారితనంతో వ్యవహరించాలని, పారదర్శకంగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్కాడ్ టీమ్, అకౌంటింగ్ ఇతర బృందాలను నియమించడం జరుగుతుందని, జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004- మంచిర్యాల నియోజవర్గాలలో ఎన్నికల నిర్వహణ కొరకు వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ రాజకీయ పార్టీ కాని, అభ్యర్థులు కాని ప్రత్యేకం కాదని, భారత ఎన్నికల సంఘం పరిధిలో నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి అంశాన్ని చిత్రీకరించాలని, ప్రముఖులు వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్ళే వరకు పూర్తిగా రికార్డు చేయడం జరుగుతుందని, చెక్పోస్టుల వద్ద, ఫ్లయింగ్ స్వాడ్ తనిఖీలు చేసే సమయంలో ప్రతి అంశాన్ని చిత్రీకరించాలని, రికార్డ్ చేసిన వీడియోలను ఎడిట్ చేయకూడదని, రికార్డు చేసిన వీడియోను యధాతథంగా భద్రపరచాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల సంబంధిత ప్రతి విషయాన్ని వీడియో, ఫొటోల రూపంలో రికార్డు చేయవలసి ఉంటుందని, ప్రచారంలో భాగంగా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు ఇతరత్రా అన్ని అంశాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో కుర్చీలు, వేదికలు, భోజనం, అల్పాహారం, త్రాగునీరు ఇతరత్రా అన్నింటికి సంబంధించి రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల ఖర్చుల పరిశీలకులకు అందించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. గత ఎన్నికల అనుభవాన్ని దృష్ట్యా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ఎన్నికల సమయంలో శిక్షకుల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుచులాపూర్ మాజీ సర్పంచును సన్మానించిన ఉపాధ్యాయులు

**తలమడుగు,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్**



తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రభ దేవరావు గత నెలలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి పూర్తి కావడంతో స్థానిక గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. సర్పంచ్ ప్రభ దేవరావు గ్రామానికి మా పాఠశాలకు అనేక సేవలందించారని సర్పంచికి మా పాఠశాల తరపునుంచి ఎంత చేసిన తక్కువేనని పాఠశాల అనేక సమస్యలు తీర్చాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగన్న ఉపాధ్యాయులు జగన్ శ్రీనివాస్ గంభీర్ గ్రామస్తులు దేవన్న మల్లయ్య గంగారెడ్డి జనార్దన్ స్వామి రణవీర్ లు ఉన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా... ఆత్రం సుగుణ

**తలమడుగు,ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్ :**

వెనుకపడ్డ ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను అంటూ ఆత్రం సుగుణ తలమడుగు మండల పర్యటనలో పేర్కొన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టికెట్ కోసం




దరఖాస్తు చేసుకోగా అందులో భాగంగా తలమడుగు మండలంలో పర్యటించి నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తారని నినాదంతో మండలంలోని ప్రజలను కలుస్తూ అదేవిధంగా మండల కేంద్రంలో జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ లను మర్యాదపూర్వకంగా కలిసి సహకరించగలరని కోరారు. అదిలాబాద్ జిల్లా వెనుకబడ్డ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నేను ముందుకు వస్తుందని ప్రజలంతా తమ వెంట నిలవాలని కోరారు. ఆమెతో నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

# 11 న 5 టిజి సెట్ గురుకుల ప్రవేశ పరీక్ష

**ఆసిఫాబాద్ ప్రతినిది 9 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**



నాలుగవ తరగతి పూర్తి అయి 5వ తరగతి లోకి ప్రవేశం కోసం ఈ నెల 11 వ తేదీన ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీనాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కు విద్యార్థులు ఉదయం 9గంటలకే పరీక్ష సెంటర్ కి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కు వచ్చేటప్పుడు హాల్టికెట్, బ్లు లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు, వాటర్ బాటిల్ తప్పనిసరిగా తమతో తెచ్చుకోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొనని వారు వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష వ్రాసినవారు ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్,బి. సి. వెల్ఫేర్, జనరల్ గురుకుల పాఠశాలలో ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు.

# ఈనెల 12న టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశం

**ఆసిఫాబాద్ ప్రతినిది 9 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ( టీయూడబ్ల్యూజే - ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 12వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ తెలిపారు.జర్నలిస్టు సమస్యలు భవిష్యత్ కార్యాచరణ యూనియన్ కార్యకలాపాలపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# పులి కేసులో నిందితులకు బెయిల్ తిరస్కరణ

**ఆసిఫాబాద్ ప్రతినిది 9 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో తాజాగా పులిని హతమార్చిన కేసులో నిందితులకు కోర్టు బెయిల్ తిరస్కరించినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. పులిని హతమార్చిన కేసులో నిందితులకు కోర్టు బెయిల్ తిరస్కరించినట్లు వివరించారు. పులి సంరక్షణ కోసం సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. వన్యప్రాణులకు హాని చేస్తే బెయిల్ దొరకడం కూడా కష్టమేనన్నారు.

# అన్న భావు సాటే విగ్రహానికి విరాళం అందజేత

**తానూర్, ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఉమ్రి(కే)గ్రామంలో ఈ నెల 25న అన్న భావు సాటే విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. ఈ సందర్భంగా తానూర్ మాజీ జెడ్పిటిసి జాదవ్ పోతాజీ పటేల్ 11,000 రూపాయలను విగ్రహ ప్రతిష్టాపన నిమిత్తం విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉత్తం భలే రావు,జాదవ్ శివాజీ పటేల్,ఎఎంసి డైరెక్టర్ భైంసా మార్కెట్ చిలింకర్ గంగాదర్,మాజీ సర్పంచ్ రాములు,తానూర్ విడిసి కార్యదర్శి టక్కన్ రాజ్ కుమార్,బోసి బాబు,లక్ష్మణ్ శ్రీకాంత్,సాయినాథ్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కాగజ్ నగర్,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్



కాగజ్ నగర్ మండలంలోని ఈజ్ గాం వద్ద శుక్రవారం తెల్లవారుఝామున రెవెన్యూ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు శ్యామ్ లాల్, రాజ్ కుమార్, శ్రీనివాస్‌లు విలేఖరులతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. వారి కథనం ప్రకారం అర్ధరాత్రి 1.30 గం. ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకి సంబంధించిన విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈజ్‌గాం సమీపంలో ఒక మహేంద్ర ట్రక్కు నెంబర్ టిఎస్01యుబి4765లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అమీర్ ఖాన్, మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు ట్రక్కు యజమాని అయినర బియ్యాన్ని మహారాష్ట్రకి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఈజ్‌గాం సమీపంలో పట్టుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని తూకం వేయగా సుమారు 38.72 క్వింటాళ్ల బియ్యాన్ని భద్రత నిమిత్తం ఎం ఎల్ ఎస్ పాయింటు (కాగజ్ నగర్) కు తరలించడం జరిగిందని తెలిపారు.

## జీఎం కార్యాలయంలో మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్:



శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏరియాలోని వివిధ విభాగాల ఉద్యోగులతో మల్టీ డిపార్ట్ మెంటల్ కన్వీనర్ రఘుకుమార్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు జరిగినది. ఈ సందర్భంగా రఘుకుమార్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న అన్ని విభాగాల వారు సమయపాలన పాటిస్తూ తమ తమ పనులను సకాలంలో పూర్తిచేసి సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా ఏరియాలోని వివిధ విభాగదిపతులు అయిన ఏరియా ఇంజనీర్ చంద్ర శేఖర్ రెడ్డి , ఏ జీ ఎం (ఫ్&ఏ), మురళీధర్, డీజీఎం లు పి. అరవింద రావు, చిరంజీవులు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు కూడా డంపర్, షావల్ ఆపరేటర్స్‌గా పదోన్నతి పొందాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్:

డైరెక్టర్ (ప్రాజెక్ట్) అండ్ ప్లానింగ్ జి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి శ్రీరాంపూర్ ఉపరితల గనిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి శ్రీరాంపూర్ ఉపరితల గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిలతో మాట్లాడి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉద్యోగంలో చేరడం జరుగుతుందని చెప్పారు. అలాగే మహిళలు కూడా డంపర్, షావల్ ఆపరేటర్స్ గా పదోన్నతి పొందాలి అని మహిళలు తమకు నైపుణ్యం ఉన్న కేటగిరీలను ఎంచుకొని ముందుకు వెళ్లాలని, మహిళా డంపర్ ఆపరేటర్లు షావల్ ఆపరేటర్లుగా అవకాశాలు ఉన్నాయని కావున మహిళలు తమ యొక్క ప్రతిభను చూపించి ఆయా కేటగిరీలలో పదోన్నతి పొందడానికి ప్రయత్నించాలని సూచించారు. అలాగే ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారితో ఓబీ ఉత్పత్తి పై సమీక్షించడం జరిగింది. ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారిని నిర్దేశిత రోజువారి లక్ష్యాన్ని సాధించాలని ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఓబి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి ఓబి వెలికితీత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పని ప్రదేశాలను పరిశీలించి రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని రోజువారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉత్పత్తి అయిన బొగ్గు వినియోదారులకు సరైన సమయంలో రవాణా చేయాలని సూచించారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి పురుషోత్తమ రెడ్డి , గని మేనేజర్ జె సుధీర్, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో నెలకొన్న సమస్యలుపరిష్కరించాలి

నిర్మల్,ఫిబ్రవరి09, సూర్య మేజర్ న్యూస్

విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఏఐఎస్ఎఫ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు. అనంతరం కళాశాలలో విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందులో నాయకులు అంబదాస్ ప్రవీణ్ స్టాలిన్ ఉన్నారు.

## యువ పాత్రికేయులకు ఆదర్శం ఆకుల మురళీ గౌడ్





ముధోల్, ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్ :

యువ పాత్రికేయులకు ఆదర్శం ఆకుల మురళి గౌడ్ అని ముధోల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు డా. ఛాతరాజు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లో సీనియర్ పాత్రికేయులు ఆకుల మురళి గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి ప్రముఖ దినపత్రికల్లో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉన్నారని తెలిపారు. నిత్య జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి యువ పాత్రికేయులను ప్రోత్సహించారన్నారు. ఎన్నో అవార్డులు సాధించడంతోపాటు ప్రజల నుండి ప్రశంసలు పొందారన్నారు. నేటి యువత జర్నలిజాన్ని దైవంగా భావించే విధంగా వెన్ను తట్టి ప్రోత్సహించిన తీరు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీనివాస్ గౌడ్, చంద్రమణి, రాజేశ్వర్, రాహుల్, విజయ్, తిరుపతి గౌడ్, సునీల్, పవన్ కుమార్, శరత్ గైక్వాడ్, రమేష్, గంగారెడ్డి, జాధవ్ నాగేష్, పి. నాగేష్, తదితరులు, పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు తనవంతు సహాయం

తలమడుగు,ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్ :

ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే, మనం ఏ స్థితిలో ఉన్న కన్న తల్లిదండ్రులను పుట్టిన ఊరును చదువుకున్న బడిని మర్చిపోవద్దు అని ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి అన్నారు. పొచ్చర గ్రామంలో గల




భాగంగా జడ్పీఎస్ఎస్ పాఠశాలలో తలమడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వినోద్ రెడ్డి ఆయన పుట్టిన రోజు సందర్భంగా పదివేల రూ.(10000/-) విలువగల 10 కుర్చీలను మరియు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ఉపయోగపడే సామాగ్రిని అందజేస్తూ ఉదరతను చాటుకున్నారు. నేను చదువుకున్న పాఠశాలకు సేవలు చెయ్యండి నా అదృష్టంగా భావిస్తున్నానని నాకెంతో సంతోషంగా ఉందని వినోద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భైంసా,ఫిబ్రవరి 09,సూర్య మేజర్ న్యూస్

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కు భారతరత్న అవార్డు ఇవ్వడంతో శాసనసభ ప్రాంగణంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి బిజెపి ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న దక్కడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తించి భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. పీవీ నరసింహారావు హాయంలో



దేశం ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వీరితో పాటు బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ,పాయల శంకర్,పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

# రైస్ మిల్లర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి



వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి తహశిల్దార్లు, రైస్ మిల్లర్లతో లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు కేటాయించగా 73 శాతం పూర్తి చేయడం జరిగిందని, లక్ష్యసాధనలో అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 2022-23 ఖరీఫ్కు సంబంధించి సి.ఎస్.సి. క్రింద 17 వేల 58 మెట్రిక్ టన్నుల రారైస్ రైస్ మిల్లులకు కేటాయించగా 16 వేల 835 మెట్రిక్ టన్నుల సి.ఎం. ఆర్. పూర్తి చేయడం జరిగిందని, ఎఫ్.సి.ఐ. క్రింద 33 వేల 171 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 17 వేల 692 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్., 29 వేల 225 మెట్రిక్ టన్నుల రా రైస్ కేటాయించగా 24 వేల 367 మెట్రిక్ టన్నుల సి. ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రబీకి సంబంధించి ఎఫ్.సి.ఐ. క్రింద 22 వేల 593 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ రైస్ మిల్లులకు కేటాయించగా 17 వేల 834 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని, 38 వేల 611 మెట్రిక్ టన్నుల రారైస్ కేటాయించగా 258 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా మండల వారిగా ప్రతి రోజు పురోగతిని పరిశీలించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను రైస్ మిల్లులు పూర్తి చేయాలని తెలిపారు. మాసాంతంలోగా లక్ష్యాలను పూర్తి చేసే విధంగా రైస్ మిల్లుల సంఘాల ప్రతినిధులు రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## జాతీయ ఆహార సంస్థ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి09, సూర్య మేజర్ న్యూస్ :

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నేషనల్ ఫుడ్ కార్పొరేషన్ యాక్టు-2013 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాతీయ ఆహార సంస్థ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ముల్కల్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని ఆందోళన జరిగిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ఆహార సంస్థ సభ్యులు ఆనంద్, గోవర్ధన్, శారద, భారతి, జ్యోతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఆర్.సి.ఓ. స్వరూపారాణితో కలిసి



ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, తరగతి గదులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆహార సంస్థ కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పాఠశాలలో నెలకొన్న పరిస్థితుల పట్ల ప్రిన్సిపల్ మోహన్పై ఆగ్రహం వెలిబుచ్చారు. నాణ్యత లేని ఆహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటాయని, మెను ప్రకారం ఖచ్చితంగా ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థినీ, విద్యార్థులు వివరించగా కమీషన్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించి సకాలంలో నాణ్యమైన ఆహారంతో పాటు విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ముల్కల్లలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. పాఠశాలల్లో ఖచ్చితంగా పేరెంట్స్ కమిటీ సంబంధించి రిజిస్టర్లు నిర్వహించాలని, ఫిర్యాదుల బాక్స్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం అందించే మౌళిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలలను సందర్శించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల సమస్యలు, ఆర్.సి.ఓ., ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది, ఫుడ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై వారం రోజుల లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని అధికారులను, బాధ్యులపై నేషనల్ ఫుడ్ కార్పొరేషన్ యాక్టు-2013 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు


ముధోల్.ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్

ముధోల్ మండలంలోని రామ్ టెక్ గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భైంసాలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకులు భుజంగరావు పటేల్ తో పాటు స్థానిక నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆత్మ స్వరూప్, సీనియర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, సాయ రెడ్డి, స్థానిక నాయకులు జనార్ధన్, శంకర్, భోజారాం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ముధోల్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో చోరీ

ముధోల్.ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్



ముధోల్ మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో అర్ధరాత్రి చోరీ జరిగింది. భారత్ గ్యాస్ ఆఫీస్ వెనుక భాగంలోని ఇనుప కిటికీని గ్యాస్ కట్టర్ తో తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. రూ. 15000 నగదు, సీసీ కెమెరాల డివిఆర్ ను దుండగులు దొంగిలించారు. సంఘటన స్థలంలో ముధోల్ సిఐ మల్లేష్, ఎస్ఐ సాయికిరణ్ వచ్చి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ ఆహార సంస్థ కమీషన్ ఛైర్మన్ను మర్యాద పూర్వకంగా కలిసిన..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల,ఫిబ్రవరి09, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయానికి శుక్రవారం విచ్చేసిన జాతీయ ఆహార సంస్థ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్రెడ్డిని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అందించే మెనూను సంబంధిత అధికారులు నిరంతరం పరిశీలించేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ఆహార సంస్థ సభ్యులు ఆనంద్, గోవర్ధన్, శారద, భారతి, జ్యోతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం, 10 ఫిబ్రవరి 2024

## దేశవ్యాప్త కార్మిక కర్షకుల బందు సింగరేణిలో విజయవంతం చేద్దాం

### సిఐటియూ బ్రాంచ్ అధ్యక్షులుబి ఎస్. వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ లో ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు తమ బొగ్గు బావులను వేలం పాటలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సమ్మెలో పాల్గొని



విజయవంతం చేయాలని సిఐటియు, ఏఐటీయుసీ, ఐఎన్టియుసీ, హెచ్ఎంఎస్ సంఘాలతో పాటు రైతు సంఘాలు చేస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కోరడం జరిగింది. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినాక నడుస్తున్న కోల్ ఇండియాలో నడుస్తున్న బొగ్గు బావలను సైతం వేలంపాటలో పెట్టి ప్రభుత్వ రంగమైన కూలింగ్ నిర్వీర్యం చేయడమే కాక సింగరేణి సంస్థ ఎక్స్ప్లోరేషన్ ద్వారా ఖర్చు చేసిన నాలుగు బొగ్గు బావులను కూడా వేలం పాటలో పెట్టి బడా కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా వేలంపాట్ల చట్టాన్ని తీసుకువచ్చారని దానితోపాటే చెల్లింపులో తేడాలు కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలతో పాటు అసంఘటిత కార్మికులకు కనీస వేతనం కూడా లేకుండా చేస్తున్న విధానాలతో పాటు పని గంటలు పెంచే విధంగా కార్మిక చట్టాలను కుదించి సమ్మె చేసే హక్కును సైతం కాల రాసిన విధంగా చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలలో తోపాటు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ చేస్తున్న సమ్మెకు రైతు సంఘాలు సైతం మద్దతు తెలుపుతున్నందున సింగరేణిలోనూ పెండింగ్ సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ సొంతింటి పథకం వంటి సమస్యలపై కార్మికులందరూ కలిసి వచ్చి దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరుతూ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి సీనియర్ నాయకులు అలవాల సంజీవులు కరపత్రాలు పంచడం జరిగింది.

## దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి జెఎసి

**బెల్లంపల్లి టౌన్,ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్,**

కేంద్రంలో కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలకు ప్రతికడిద్దాం మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్ సీడ్ ప్రకటిద్దాం ఈనెల ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను



విజయవంతం చేయాలని జెఎసి ఆధ్వర్యంలో మంచిర్యాలలో సనహాక సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 15 కార్మిక సంఘాలు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి సమ్మెను విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ మణి రామ్ సింగ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు సంఖ్య రవి ఏఐటియుసి నాయకులు మేకల దాసు ఐఎన్టిసి నాయకులు హెచ్ ఎం ఎస్ నాయకులు తదితర కార్మిక నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని సనహక సదస్సును విజయవంతం చేయడం జరిగింది.

## మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ సి & ఎం.డీ శ బలరాం ఆదేశాలనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను శుక్రవారం నిర్వహించడం జరుగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ కమిటీ చైర్మన్ (ఎస్ఓ.టు జీఎం) కన్వీనర్ ఏ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్కే ఓ.సి గని మొదటి రెండవ మూడవ షిఫ్ట్ ల లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు.గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరడానికి తమ యొక్క పనితనాన్ని



మెరుగుపరచుకోవడం వలన లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, సిఎంఓ ఏఐ ప్రెసిడెంట్ సత్యారి రమేష్, ఆర్కే.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఏజీఎం ఈ అండ్ ఎం నాగరాజు,ఆర్.వి.ఎస్.కే ప్రసాద్ (డిజిఎం ఎఫ్ అండ్ ఏ) ఆర్ వి ఎస్ కే ప్రసాద్, (డీ.జీ.ఎం ఐ.ఈ.డి) పి రాజన్న, మైత్రేయ బందు (డి.వై పి.ఎం), గని మేనేజర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, గని ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరిలో అధిక యూరియా వాడకం వల్ల

## కలిగే నష్టాల గూర్చి రైతులకు అవగాహన

**సోన్, ఫిబ్రవరి09,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ రైతు వేదికలో అధిక యూరియా వాడడం వల్ల జరుగు అనర్థాలపై శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అవసరానికి మించి యూరియా వాడడం వల్ల నేలల్లో అనేక మార్పులు సంభవించి సారాన్ని కోల్పోతున్నాయి. మొక్కలకు తెగుళ్లు చీడ పీడలు



వచ్చి రైతులు నష్టపోతున్నారు కావున రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి ఆ స్థానంలో ట్రైకో డెర్మా ,సూడోమోనాస్ . రైజోబియం వంటి జీవన ఎరువుల వినియోగం పెంచడం వల్లా నేలల్లో సహజంగా ఉన్నటువంటి నత్రజని, భాస్వరం, పోటాష్ తో పాటు మొక్కకు కావాల్సిన సూక్ష్మ పోషకాలు సహజంగా అంది ఆరోగ్యవంతమైన పంట తో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. నేలను సారవంతంగా ఉంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ క్లస్టర్ ఏఈఓ అశోక్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఓసి గని ప్రాజెక్టును సందర్శించిన

## డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్ రెడ్డి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ రామకృష్ణాపూర్ ఓ.సి ప్రాజెక్టుని సందర్శించారు. డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ముందుగా ఓపెన్ కాస్ట్ యొక్క మ్యాప్ లను పరిశీలించారు, అనంతరం యంత్రాల యొక్క పనితీరును మెరుగుపరిచి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్కే ఓ.సీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఏ.జి.ఎం నాగరాజు, ఈ అండ్ ఎం, గని మేనేజర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి రుద్ర సహిత చండియాగం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లోని రైల్వేస్టేషన్ స్టేషన్ దగ్గర ఉన్నటువంటి,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మహంకాళి దేవస్థానం లో సంవత్సర కాలం(12 సార్లు),నెలకు ఒకసారి చేయబడుతున్న శ్రీ లక్ష్మి గణపతి రుద్ర సహిత చండియాగం, మూడవసారి అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం చండి యాగ యాగ్నికులు, శ్రీ దేవి ఉపాసకులు బ్రహ్మ శ్రీ ముస్త్యాల సంతోష్ శర్మ, మహంకాళి దేవాలయ పూజారి అవదూత శర్మ , సురేష్ శర్మ, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, చండి యాగం అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో చండి యాగ నిర్వాహకులు తిరుపతి గౌడ్, గోవిందుల రమేష్, నిమ్మల సాయి, ముష్క శంకర్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిర్మల్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముందుగా పీఆర్టీయూ వ్యవస్థాపకుడు యాదగిరికి నివాళులర్పించారు. అనంతరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1971 సంవత్సరంలో పిఆర్టియు సంఘం ఆవిర్భవించి ప్రస్తుతం 75వేల మంది సభ్యత్వంతో కొనసాగుతోందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషిచేస్తుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**నిర్మల్ ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 7వ తేదీన ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేష ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ పోటీ మహాత్మా జ్యోతి బాపూలే (నిర్మల్) పాఠశాలకు చెందిన విద్యార్థుల పి. శివ రేవంత్, కృతిక్, సాయిదీపక్ క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈనెల 10,11 తేదీలలో జరిగే భద్రాద్రి కొత్తగూడెం జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నందకుమార్, పీఈటీ పెంటన్న తెలిపారు.

## సమ్మక్క సారక్క జాతర పనులు సందర్శించిన సిపిఐ పార్టీ

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఆర్కే- 1 ఎ వద్ద గల సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమ్మక్క జాతర ఏర్పాట్లు భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా లైటింగ్ ,నీటి సౌకర్యం, రోడ్డు రవాణా సౌకర్యం , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు పనులు ఏర్పాట్లు చేస్తున్న సింగరేణి యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి సురమళ్ళ వినయ్, మందమర్రి ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి శర్మ , సిపిఐ నాయకులు వనం సత్యనారాయణ, మారేపల్లి రవి, తోకల రాజన్న, మామిడాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భాజపా పల్లెకు పోదాం కార్యక్రమం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

భాజపా ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమం శుక్రవారం మందమర్రి పట్టణంలో కొనసాగింది. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి 8,9 వార్డులలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, కార్యక్రమ కో ఆర్డినేటర్ మల్లోజుల అభిలాష్ ల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి క్యాతం వెంకటరమణ, నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేపట్టి సమాజంలోని చివరి వ్యక్తి వరకు తీసుకెళ్లడం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి బిజెపి గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. గత 10 ఏళ్లలో నరేంద్ర మోధి సమర్థవంతంగా పనిచేస్తూ ప్రభుత్వం సాధించిన పథకాలు, గత మేనిఫెస్టోల్ ఇచ్చిన అయోధ్య హామీ అమలు, చేసిన పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు పోతునూరి రాజేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

స్వర్గీయ ఏఆర్ డిఎస్పి పిఎస్ శశిధర్ జ్ఞాపకార్థం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది. మంచిర్యాల అంజనీ పుత్ర ఎస్టేట్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, శశిధర్ సతీమణి పిఎస్ మమత, పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా శశిధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగ పరచుకోండి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఫిబ్రవరి 12న ఉదయం 10 గంటలకు మందమర్రి ప్రభుత్వ ఐటిఐ నందు నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ జి.దేవానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతు హైదరాబాద్, మంచిర్యాల ప్రముఖ బహుళ జాతీయ సంస్థలే కాక స్థానిక కంపెనీలు సైతం ఈ మేళాకి హాజరవుతున్నాయని తెలిపారు. ఐటిఐ పూర్తి చేసిన ఆసక్తిగల అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in వెబ్ సైట్ లో పేర్లు నమోదు చేసుకుని, రెస్యూమ్, బయోడేటా, అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్ కాపీ ఐటిఐ మార్క్స్ మెమో, పదోవ తరగతి మెమో, ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్ కాపీ, రెండు ఫోటోలతో బాటు ఇతర ధ్రువీకరణ పత్రాలతో అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. ఇతర సమాచారానికై ప్రిన్సిపాల్ జి.దేవానంద్ 7013846573, ఎన్. సునీల్ బాబు 9154549697 గల నంబరులో చరవానిలో సంప్రదించ గలరని తెలిపారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రాంటెంకి శశికుమార్

**మందమర్రి, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమిస్తూ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, విశాఖ జేఎండి గడ్డం వంశీ కృష్ణ చేతుల మీదుగా రామటెంకి శశికుమార్ నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ ఈ బాధ్యతల అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ నార్ల నిహార్, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ రెడ్డి, బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు ముడిమడుగు మహేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ గెలుపు దిశగా పనిచేస్తానని, వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

## సోన్ మాజీ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలు చేసిన అక్రమాలపై విచారణ జరపాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**సోన్, ఫిబ్రవరి 9 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన సోన్ గ్రామ మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ కలిసి గ్రామపంచాయతీ నిధులను అక్రమంగా దోచుకున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ విడిసి సభ్యులు మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్ వినోద్ కుమార్ గ్రామానికి వచ్చిన నిధులను పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ తో కలిసి అక్రమంగా దోచుకున్నారని, అలాగే రోడ్డు వెడల్పు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను నరికి వేయించి కొన్ని లక్షల రూపాయలకు అక్రమంగా అమ్ముకొని సర్పంచ్ తన సొంత పనులకు వాడుకున్నారని, అలాగే వీడీసీ సభ్యుల నుండి గ్రామంలో తిరుగుతున్న కోతుల బెడదను తగ్గించడానికి, కోతులను అడవిలో విడిచి పెట్టాలని వి డి సి సభ్యులను నమ్మించి ఐదు లక్షల రూపాయలు తీసుకొని, సొంత ఖర్చులకు వాడుకున్నారని, తిరిగి వీడిసి సభ్యులు 5 లక్షల రూపాయలు తిరిగి ఇవ్వాలని కోరగా, సర్పంచ్ వినోద్ కుమార్ నేను ఇవ్వను ఏం చేస్తారో చేసుకోండి అని వీడిసి వారిపై దురుసుగా ప్రవర్తించాడని వీడీసీ సభ్యులు అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను పంచాయతీ సెక్రెటరీ సహకారంతో కొన్ని లక్షల రూపాయలను దుర్వినియోగం చేసి తన సొంత ఖర్చులకు వాడుకున్నారని వీడీసీ సభ్యులు ఆరోపించారు. అలాగే మాజీ సర్పంచ్ వినోద్ కుమార్ భార్య విద్యుల్లత రేషన్ షాపు నడుపుతుండటంతో, ప్రజలకు రేషన్ సరిగా ఇవ్వడం లేదని, ఆమె నుండి రేషన్ డీలర్ తొలగించి అర్హులైన వారికి ఇవ్వాలని వీడీసీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ పై విచారణ జరిపించి మా అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ కు, అలాగే ఫారెస్ట్ అధికారులకు, డిపిఓ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించామని వి డి సి సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**పెంబి, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెంబి మండల కేంద్రంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల శంకర్, పంచాయతీ కార్యదర్శి అనిల్, నాయకులు గుగ్గిళ్ల భూమేష్,తోకల మహేందర్, ఐదు నర్సయ్య,నరసింహ చారి, మహేందర్,బోరె రమేష్,మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ భూమన్న,రాజు, లోకేష్, సాంబన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి: సుహాసిని

**నిర్మల్ ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఏర్పాటు చేసిన శక్తి వందన్ అభియాన్ వర్క్ షాప్ కి ముఖ్యఅతిథిగా అదిలాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, శక్తి వందన్ కార్యక్రమం రాష్ట్ర సమన్వయ కర్త సుహాసిని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి జిల్లాలో బిజెపిని బూత్ స్థాయిలో బలోపేతం చేసి, నారి శక్తి వందన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం లో ఐదవ రోజైన శుక్రవారం నాడు ఈవిఎం యంత్రాల మొదటి లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి) ని పరిశీలించారు.ఈ సందర్భంగా. ఈ నెల 14వ తేదీ వరకు మొదటి లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎఫ్ఎల్ సీ ప్రక్రియను సీ సీ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవీఎంల గోడౌన్ వద్ద ఎఫ్ఎల్సీ నిర్వహణ ఏర్పాట్లు, బందోబస్తు, వెబ్ కాస్టింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే గుర్తింపు కార్డులు ఉన్న వారిని ప్రాంగణంలోకి అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీఓ. రత్న కళ్యాణి, ఎన్నికల సూపరెండెంట్ శ్రీనివాస్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-1 ఎ సమ్మక్క సారక్క జాతర పనులను సమీక్షించిన జిఎం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మందమరి ఏరియా ఆర్కే- 1 ఎ సమ్మక్క సారక్క జాతర పనులను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ శుక్రవారం సమీక్షించారు, ఈ సందర్భంగా జిఎం ఎప్పటికప్పుడు అధికారులతో పర్యవేక్షిస్తూ వచ్చే భక్తులకు కార్మికులకు ఏట్లాంటి ఇబ్బందులు ఉండకుండా ఉండాలని అధికారులకు ఎల్లవేళలా సూచనలు ఇస్తున్న జీఎం మనోహర్, భక్తుల సౌకర్యార్థం లైటింగ్, బాత్రూమ్స్, వాటర్ సౌకర్యం ఎక్కువ ఉండాలని సూచించారు, రోడ్డు సౌకర్యం మంచిగా ఉండాలని అధికారులకు చెప్పడం జరిగింది, ఆయన వెంట ఎస్ఓ టు జిఎం, సివిల్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు ఆర్కే -1 ఏ మేనేజర్ జయంత్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## రాజశ్యామల నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి'

**నిర్మల్ ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్**

రాజ్యశ్యామల పీఠంలో నిర్వహించే శ్యామల నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలనీ శ్రీ శివ రాజయోగి కృష్ణ స్వామీజీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాజశ్యామల పీఠంలో రేపటి నుంచి జరిగే ఉత్సవాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రేపటినుండి 18వ తేదీ వరకు రాజ్యశ్యామల నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. 14వ తేదీన 11 వేల మహిళల భక్తులతో కుబేర కుంకుమార్చన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు బుక్స్ అందజేత

**పెంబి, ఫిబ్రవరి 9, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ వర్మ విద్యార్థుల కు స్వంత ఖర్చుల తో ఇంగ్లీష్ ప్రాక్టీస్ పేపర్ బుక్ ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష లకు విద్యార్థులు సిద్ధం కావాలని 10 తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిమిత్తం సాయంత్రం విద్యార్థుల ఆకలి తీర్చడానికి ప్రధాన ఉపాధ్యాయులు రాంచందర్ అల్పాహారం అందజేశారు. ఇలాగే పదవ తరగతి విద్యార్థుల పరీక్షల వరకు దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అల్పాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచందర్, ఉపాధ్యాయులు నరసింహ చారి, కృష్ణ ప్రసాద్, ప్రతాప్, రాజేందర్, సంజీవ్, రమేష్, సీఆర్పీ విట్టల్, తదితరులు ఉన్నారు.

